# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం 25 07 2025

సంపుటి 1 సంచిక 86

పేజీలు : 03

UDYAM / TS-09-0148996




## చరిత్రలో ఈ రోజు



**1935:** తెలుగు సినీ నటుడు, భారత పార్లమెంటు సభ్యుడు కైకాల సత్యనారాయణ జననం (మ. 2022). (చిత్రంలో)

**1952:** ప్రముఖ మిమిక్రీ, వెంట్రిలాక్విజం కళాకారుడు లోకనాథం నందికేశ్వరరావు జననం.

**1977:** భారత రాష్ట్రపతి గా నీలం సంజీవరెడ్డి అధికారం చేపట్టాడు.

**1981:** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయము అనంతపురం లో స్థాపించబడినది.

**2002:** భారత రాష్ట్రపతిగాఅబ్దుల్ కలాం అధికారం చేపట్టాడు.

**2017:** భారత రాష్ట్రపతిగా రామ్‌నాథ్ కోవింద్ బాధ్యతలు



## ఆగస్టు 2న పీజేటీఏయూ స్నాతకోత్సవం

రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవాన్ని ఆగస్టు 2వ తేదీన నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జీఈ సీహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఈ వేడుకలకు భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఎల్ జాట్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన ఈ స్నాతకోత్సవం జరగనుందని రిజిస్ట్రార్ వివరించారు. ఈ స్నాతకోత్సవంలో 519 మంది యూజీ, పీజీ, పీహెచ్ డి విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారని తెలిపారు. స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కార్యక్రమంలో పాటించవలసిన సూచనలు, అడ్మిట్ కార్డు, డ్రెస్ కోడ్ వివరాలను విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in లో చూడవచ్చని రిజిస్ట్రార్ వివరించారు

**దశ, రంగారెడ్డి**



# మేడారంలో ఏం జరిగింది?

### ఏడాది క్రితం పడగ విప్పిన ప్రకృతి... నేల కూలిన వందలాది వృక్షాలు..

### భూకంపం తాకిడికి ఊగిన మేడారం సమ్మక్క, సారక్క గద్దెలు..

### యాదృచ్ఛికమా... |ఇంకేమైనా ఉందా..? భయాందోళనలో ప్రజలు...!

**దశ, వరంగల్ :** సరిగ్గా ఏడాది క్రితం తెలంగాణ రాష్ట్రంలోని మేడారంలో ప్రకృతి ఒక్కసారిగా పడగ విప్పింది. మేడారంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో హోరుమని గాలులు వచ్చాయి. చూస్తుండగానే వందలాది వృక్షాలు నేలకు కూలిపోయాయి. వర్షాలు విపరీతంగా కురిసాయి. తద్వారా మేడారం పరిసర ప్రాంతాలన్నీ ధ్వంసం అయ్యాయి. ఈ వర్షాన్ని, హోరుగాలిని మర్చిపోకముందే భూకంపం వచ్చింది. భూకంపం తాకిడికి మేడారం సమ్మక్క, సారక్క గద్దెలు ఊగిపోయాయి. ప్రాణ నష్టం చోటు చేసుకోకపోయినాప్పటికీ.. ఆస్తి నష్టం సంభవించకపోయినప్పటికీ భూకంపం మాత్రం ప్రజలను భయకంపితులను చేసింది. మేడారం సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందా.. ఇంకా ఏదైనా దాని వెనక ఉందా.. అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లభించలేదు. మేడారం ఘటన అలా ఉండగానే ఈ సంవత్సరం వర్షాకాలంలో ఇప్పటివరకు దేశంలోఅలాంటి ఘటనలు కొన్నిప్రాంతాలలో చోటుచేసుకున్నాయి. గడచిన నాలుగు నెలల్లో మనదేశంలో పలు ప్రాంతాలలో ప్రకృతి ఒకసారిగా తన ఉగ్రరూపాన్ని చూపించింది.. బీభత్సమైన గాలులు.. అదే స్థాయి వర్షాలతో ఆ ప్రాంతాలను అతాలకు తలం చేసింది. దాదాపు ఏప్రిల్ ఒకటి నుంచి

..మిగతా 3వ పేజీలో ➔

## కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: సీఎం



**దశ, న్యూఢిల్లీ:** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో పరిస్థితిని సమీక్షించాలని సూచించారు

## ఇండియన్ టెకీలను తీసుకోవద్దు: ట్రంప్

**దశ, న్యూఢిల్లీ:** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ టెక్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు.



## మియాపూర్: వారంలో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్య

మియాపూర్ వారం రోజుల వ్యవధిలో ఇద్దరు టెన్త్ క్లాస్ విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు. మియాపూర్ లోని సెయింట్ మార్టిన్ స్కూల్ లో టెన్త్ క్లాస్ చదువుతున్నారు. శనివారం నాడు స్కూల్ బిల్డింగ్ పై నుండి దూకి షేక్ రిజ్వన్ (15) ఆత్మహత్య చేసుకున్నాడు. అదే క్లాస్ చదువుతున్న హన్సిక ఈ రోజు తాను ఉంటున్న అపార్ట్మెంట్ పై నుంచి దూకి చనిపోయింది... వరుసగా జరిగిన ఘటనలతో రెండు కుటుంబాల్లో

**దశ, హైదరాబాద్**



### పుత్రునికి కేసీఆర్ పుట్టిన రోజు దీవెన...!

తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, పార్టీ అధినేత, కేసీఆర్ నుంచి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. తన భార్య శైలిమ ,పుత్రుడు హిమాన్షు ను తోడ్కొని ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న కేటీఆర్, తన తల్లిదండ్రులను కలిసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా, తన పుత్రున్ని ఆలింగనం చేసుకున్న కేసీఆర్, కొడుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కేసీఆర్ శోభమ్మ దంపతులు కేటీఆర్ ను ఆశీర్వదించారు



### తెలంగాణ భవన్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**దశ, హైద్రాబాద్:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్ పరిసరాలు కోలాహలంగా మారాయి. తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుంచి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్న అభిమానుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని చెప్పారు. తనను అభిమానించే వారి ప్రేమ ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానన్నారు.

### ఫోన్ ట్యాపింగ్... బిఆర్ఎస్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉంది విప్ ఆది శ్రీనివాస్



**దశ, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉందని విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ 10 ఏళ్ల పాటు ఫోన్ ట్యాపింగ్ చేసి దొరికిపోయిన దొంగలు ..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆడిపోసుకునే విధంగా సొంత ప్రత్రికలో రోత రాతలు రాస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగల పాపం పండిది..లోక్ సభ ఎన్నికలో గుండు సున్నా కు పరిమితమయ్యారు ఫోన్ ట్యాపింగ్ లో సూత్రధారులు, పాత్రధారులు పాత్ర తేలాల్సి ఉంది కలుగులో దాకున్న కూడా ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదిలే ప్రసక్తే లేదు మా నాయకుడు దమ్మున్న వారు మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ..బిఆర్ ఎస్ లో నియంతృత్వ పోకడలు ఎక్కువ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంపైవిషప్రచారంచేసేబిఆర్ఎస్‌పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్ష పాత్ర పోషించలేక ఫాం హౌస్ కి పరిమితమయ్యారు మీ పత్రికల్లో మీరే రాసుకొని డబ్బా కొట్టుకోండి.. మీ పత్రికలో రోత రాతలు మానుకోకుంటే ఫోన్ ట్యాపింగ్ తో సినీతారలు, జడ్జీలు, భార్య భర్తలు మాట్లాడుకున్న మాటలను విన్నారని కవితే బహిరంగంగా చెబుతున్నారు ఫోన్ ట్యాపింగ్ బురద మాకు అంటించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో గురురువారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.-

..: దశ, నకిరేకల్ :..

## మల్లారెడ్డి విద్యాసంస్థలపై ఐటీ దాడులు?



**దశ , హైదరాబాద్:** మల్లారెడ్డి విద్యా సంస్థల ఓనర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఐటీ దాడులు జరుగుతున్నాయి. మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లు, విద్యాసంస్థల్లో సోదాలు చేస్తున్నారు. ఇంజనీరింగ్,మెడికల్ సీట్ల కోసం విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేశారనే ఫిర్యాదులురావడంతో మల్లారెడ్డి కుమారుడు భద్ర రెడ్డి, ప్రీతి రెడ్డి ఇళ్లలో కొనసాగుతున్నాయి.మల్లారెడ్డి యాజమాన్యంలోని మల్లారెడ్డి యూనివర్సిటీ, మల్లారెడ్డి మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీలు , ఇతర విద్యాసంస్థల్లో కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల నుంచి అడ్మిషన్ల కోసం భారీ మొత్తంలో నగదు వసూలు చేసినట్లు ఫిర్యాదులు ఐటీ శాఖకు అందాయి. ఈ లావాదేవీలు ఆదాయపు పన్ను రికార్డులలో సరిగా నమోదు కాలేదని ఐటీ శాఖ గుర్తించింది.దీంతో కొంపల్లిలో మల్లారెడ్డి కుమారుడు చింతల భద్ర రెడ్డి ఇంటిపై ఐటీ శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాలు భారీ నగదు లావాదేవీలకు సంబంధించిన గోప్య సమాచారం ఆధారంగా ప్రారంభమయ్యాయి. భద్ర రెడ్డి, అతని భార్య ప్రీతి రెడ్డితో సహా కుటుంబ సభ్యులను అధికారులు ప్రశ్నించారు. ఇటీవలి ఆన్‌లైన్ , నగదు లావాదేవీల వివరాలను సేకరించారు. హైదరాబాద్‌లోని కొంపల్లిలో భద్ర రెడ్డి నివాసంతో పాటు, సూరారంలోని మల్లారెడ్డి హాస్పిటల్స్ , మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు లెక్కల్లో లేని నగదును స్వాధీనం చేసుకుంది. సోదాల సమయంలో, అధికారులు సిబ్బంది మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, ఇంటి లోపలే ఉండాలని సూచించారు. ఈ సోదాలు ఆర్థిక లావాదేవీలు, ముఖ్యంగా విద్యాసంస్థల ఫీజులు , సీట్ల కేటాయింపుకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి,అతని కుమారుడు భద్రా రెడ్డి,కోడలు ప్రీతి రెడ్డి ఇళ్లపై ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవమని మల్లారెడ్డి విశ్వ విద్యా పీఠ్ వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి స్పష్టత ఇచ్చారు 2022 లో కాళోజీ రావు యూనివర్సిటీ పీజీ సీట్ల విషయంలో తమ కళాశాల పై వేసిన కేసు విషయంలో వరంగల్ పోలీసులు వచ్చి విచారణ లో భాగంగా నోటీస్ ఇచ్చారు అని తెలిపారు. పొద్దున 6 గంటలకు పోలీసులు రావడంతో అందరూ ఐటీ అధికారులు వచ్చినట్లు ప్రచారం జరిగిందని___ఈ విషయంలో తమ యూనివర్సిటీ లో అడ్మిషన్స్ అన్ని సక్రమంగా జరిగాయని___ ఎప్పుడు కూడా విద్యార్థుల విషయంలో అవకతవకలు జరగకుండా చూడటంలో మల్లారెడ్డి యూనివర్సిటీ జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు.

దశ
నిజం.. నిర్భయంగా..





## తిమ్మాయిగూడెం రోడ్డు సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు వినతి ...!

**దశ, పెద్ద అంబర్ పేట:** పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయిగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై భారతీయ జనతా పార్టీ నాయకులు గురురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆగస్టు 3న గ్రామ బోనాలు ఉన్నందున, పండుగలోగా రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని లేదా తాత్కాలికంగా సరిచేయాలని అత్యవసరంగా విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు వల్ల గ్రామ ప్రజలతో పాటు, పండుగకు వచ్చే బంధుమిత్రులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ , బీజేవైఎం నాయకులు కట్ట సాయి కిరణ్ గౌడ్ , బుర్ర స్వామి గౌడ్ , దేవరు గారి మల్లేష్ యాదవ్ , వల్లభ హరికృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**దశ, ఎల్బీనగర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గురువారం మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మన్సూరాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు కేక్ కటింగ్ చేసి, సంబురాలు నిర్వహించారు. అనంతరం మన్సూరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా 137 మంది విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, స్టేషనరీ సామగ్రిని జక్కిడి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, రామచంద్ర రెడ్డి, నర్రి వెంకన్న, రామ చారి, రుద్ర యాదగిరి, గాలయ్య, ప్రవీణ్, నర్సింహా గౌడ్ , నర్రి అంజయ్య, భాస్కర్ యాదవ్, నగేష్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీధర్, రవి, సతీష్, శివ శంకర్, అఖిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**చంపాపేట డివిజన్ లో ..**

చంపాపేట డివిజన్ కర్మన్ ఘాట్ ఎక్స్ రోడ్డులో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గజ్జల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కృష్ణామాచారి, మాజీ డివిజన్ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్, ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, నాయకులు గండి కోట శ్రీనాథ్, శాగ రోజా రెడ్డి, బొంబాయ్ యాదయ్య, హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త మేక సురేందర్, చేగొని మల్లేష్ గౌడ్, పిశివ గౌడ్, పి.జగదీష్, గౌర శ్రీనివాస్ గౌడ్, వసంత రెడ్డి, రమాదేవి, వీణమ్మ, సదానంద రెడ్డి , బండారు సత్య నారాయణ రెడ్డి, నిరంజన్ రెడ్డి, అనేగొంది జంగయ్య,లక్ష్మయ్య, ఎడ శంకర్, కేశవ రెడ్డి, అనంత రెడ్డి, గౌరి దేవి రాజు, రాజశేఖర్ రెడ్డి, గుండె బోయినచందు యాదవ్, రాఘవేందర్, గొరిగే శ్రీనివాస్, విజయ్, కుమార్, ఆనందం తదితరులు పాల్గొన్నారు. చంపాపేట లోని అంగన్ వాడీ కేంద్రంలో విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.



## ఓయూలో బి.ఆర్.ఎస్.వి. ఆధ్వర్యంలో..

**దశ నాచారం:** మాజీ మంత్రి కేటీఆర్ ను తట్టుకోలేక విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మండిపడ్డారు. ఓయూ బి.ఆర్.ఎస్.వి. నాయకులు రమేష్ నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మొక్కలు నాటి, అనంతరం బిఆర్ఎస్వి గొడుగులను, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పుస్తకాలను మాజీ ఎమ్మెల్యే గాధరి కిశోర్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీదుకువెళ్లే నేర్పు, నైపుణ్యత ఉన్న మంత్రి కేటీఆర్ భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తెలంగాణ అభివృద్ధిలో ముందుకు సాగాలని గాదరి కిషోర్, గెల్లు శ్రీనివాస్ లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో..

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు నియోజకవర్గం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరావు నాయకత్వంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. లక్ష్మీదేవిపల్లి మండలం కేంద్రంలో గల శ్రీ దాస్ ఆంజనేయ స్వామి సన్నిధిలో పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం మండలం కేంద్రంలో కేక్ కట్ చేసి కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ నందు పాలు పండ్లు బ్రేడ్ పంపిణీ చేయడం జరిగింది. అనాధ ఆశ్రమంలో వృద్దులు సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దాము లక్ష్మిదేవిపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## హుజూరాబాద్‌లో..

**దశ, హుజూరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను హుజూరాబాద్ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ వేడుకల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, రమాదేవి రోశెందర్, గనిశెట్టి ఉమామహేశ్వర్, నరేష్, కృష్ణ, ఇమ్రాన్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ బలోపేతానికి కృషి

## నాగోల్ - బండ్లగూడ డిఎం వెంకటేశం



**దశ, ఎల్బీనగర్ :** ఉద్యోగులు, సిబ్బంది ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేయాలని నాగోల్ బండ్లగూడ డిపో మేనేజర్ వెంకటేశం పిలుపునిచ్చారు. బండ్లగూడ డిపోలో జూన్ నెలకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి డిపో ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు అందజేశారు. డిపోలో అత్యధిక కే ఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు, అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు.

ఈసందర్భంగా డిపో మేనేజర్ టి.వెంకటేశం మాట్లాడుతూ... ఉద్యోగులందరూ చాలా నిబద్ధతతో పని చేస్తూ డిపోను లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేస్తున్నార్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తర్వాత సంస్థలో ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు పథకంలో లబ్ధి పొందారని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శాలిని, మెకానికల్ ఇంజినీర్ బాల యోగేశ్వరి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు హయత్ నగర్ డిపో 'డయల్ యువర్ డీఎం'**

హయత్ నగర్ 2 డిపోలో శుక్రవారం 25న మధ్యాహ్నం 12.00 నుంచి 1.00 గంటల వరకు డయల్ యువర్ డీఎం ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. హయత్ నగర్ పరిధిలోని ప్రయాణికులు 9959226419 నెంబరుకు ఫోన్ చేసి తమ విలువైన సూచనలు, సలహాలు తెలియజేయాలని కోరారు.

# అంతర్రాష్ట్ర బైక్ దొంగలు అరెస్టు

**దశ, ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ పోలీసులు గురువారం అంతరాష్ట్ర బైక్ దొంగల ముఠాను పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, 9 రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్లు, 1 యునికార్న్,1 పల్సర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 18 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... నల్గొండ జిల్లా కేతపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన షేక్ అక్రమ్ (36) హైదరాబాద్ లోని బోడుప్పల్ లో ఉంటూ ర్యాపిడో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఏపీ లోని కోనసీమ అంబేద్కర్ జిల్లా అల్లవరం మండలం కొమరగిరి పట్నం గ్రామానికి చెందిన ఈడిగ దుర్గా గంగాధర్ (31) తాపీ పని చేస్తున్నాడు. ఏపీ లోని పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రావరం మండలం




వెలివెన్ను గ్రామానికి చెందిన నీరుకొండ చరణ్ (24) హైదరాబాద్ లోని అడ్డగుట్ట సొసైటీలో ఉంటూ క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. నల్గొండ జిల్లాకు చెందిన షేక్ అక్రమ్ బీటెక్ చదివి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఒక సంవత్సరం పనిచేశాడు. ఆ తర్వాత కొంతకాలం పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశాడు. అప్పులు తీర్చడానికి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించడానికి తన స్నేహితులు గంగాధర్, చరణ్ తో కలిసి ద్విచక్ర వాహనాలను చోరీ చేసి, ఇతరులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో 23వ తేదీన ఎల్బీనగర్ లోని మాల్ మైసమ్మ ఫ్లై ఓవర్ కింద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వీరు అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేర చరిత్ర బయటపడింది. నిందితుల్లో షేక్ అక్రమ్ గతంలో డ్రగ్ కేసులో ఖమ్మం రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ్, గంగాధర్, చరణ్ ను అరెస్టు చేసి, వీరి నుంచి మొత్తం 11 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు తరలించారు.

## మున్సిపాలిటీలో "విజిలెన్స్" ఆకస్మిక తనిఖీలు




**దశ, అబ్దుల్లాపూర్‌మెట్ :** పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్నా అక్రమాలపై అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. అందులో భాగంగానే గురువారం మున్సిపల్ ఆఫీసులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పలు ఫైళ్లను పరిశీలించారు. అనంతరం విజిలెన్స్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధి హతిగూడలోని పార్కు స్థలాన్ని పరిశీలించారు. హతిగూడలోని పార్కు స్థలం 500 గజాలు ఉండగా.. అందులో కొంతమేర అక్రమార్కులు కబ్జాకు పాల్పడినట్లు అధికారులు ఫిర్యాదులు వెళ్లడంతో పార్కు స్థలం పరిశీలించారు.




## ఘనంగా టి జి ఎం ఈ యు వజ్రోత్సవాలు

**దశ, హుజురాబాద్ :** తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వజ్రోత్సవాలను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ... తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన తెలిపారు. మెడికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీజీ ఎం ఈ యు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లు గా జోష్ణ ప్రియదర్శిని, పద్మ, కార్యదర్శులుగా శోభ, జమునరాణి, సహాయ కార్యదర్శులుగా స్రవంతి, రోజా రాణి, కోశాధికారిగా కనక లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా స్వప్న, సుభాషిని, స్వరూప, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



## అన్నదానం.. ఎంతో పుణ్యకార్యం: ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు

**దశ, హైదరాబాద్ :** ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. అమవాస్య శుభ సందర్భంగా గురువారం హైదరాబాద్ కోఠి బ్యాంక్ స్ట్రీట్, రాణిపార్క్ వద్ద గల నల్లపోచమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని లక్ష్మణ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆలాంటిది పదిమందికి పంచి పెట్టడమే మహాదానమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల్లో భక్తిభావాలు పెంపొందుతాయన్నారు. పేదలకు సేవ చేయడం, సేవ, కరుణ విలువలను కాపాడటం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగిందన్నారు. కార్యక్రమంలో బజరంగ్ సేన ప్రతినిధులు శ్రీకాంత్, హరి, సతీష్, బాలాజీ, నరేష్, లక్ష్మి, చోటు, తదితరులు పాల్గొన్నారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక మరియు మతపరమైన సేవకు తన నిబద్ధతను కొనసాగిస్తోందని లక్ష్మణ్ రావు అన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగుడాలో బి ఎమ్ ఆర్ సార్థ కన్వెన్షన్ హాల్ లో జిల్లా , డివిజన్ స్థాయి అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ పథకాలపై గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి ,డీపీవో సురేష్ మోహన్ , జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాద్ రెడ్డి,జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత,పిఏసిఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, డివిజన్ విద్యుత్ అధికారి నరేష్,మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీఓ లు, ఎమ్మార్వో లు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్ లు, తదితరులు పాల్గొన్నారు.

దశ, ఇబ్రహీంపట్నం

## నేడు డయల్ యువర్ డిఎం

**దశ, భద్రాద్రికొత్తగూడెం:** కొత్తగూడెం బస్ డిపో ఆధ్వర్యంలో శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఫోన్ ఇన్ ప్రోగ్రాం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కొత్తగూడెం ఇల్లెందు పట్టణ పరిసర ప్రయాణికులు తమ సూచనలు సలహాలు ఫిర్యాదులు ఫోన్ నెంబర్ 995922 5959 ద్వారా తెలియజేయాలని డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: లింగయ్య





**దశ, నకిరేకల్ :** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బిఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు . నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్స్లో నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం కేసీఆర్ ఆలోచనలతోనే నిర్మించారని తెలిపారు, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా ఇంకా గ్రామాల్లో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరగడం లేదని విమర్శించారు, కాంగ్రెస్ సర్కార్ బిఆర్ఎస్ నాయకులపై కక్ష్యగట్టి కేసులు పెడుతున్నారని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో రాజకీయ కోణంలో కుట్రలకు తెరలేపారని ధ్వజమెత్తారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు, బిసి బిల్లు అనేది మోసపూరిత హామీ తప్పా అమలుకు నోచుకోదని విమర్శించారు, అధికారం తమదే అని కాంగ్రెస్ నాయకులు ఇంకా పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు, కృష్ణార్జునులలాగా కేటీఆర్ , హరీష్ రావు కాంగ్రెస్ నాయకులను చీల్చి చెండాడుతున్నారనీ, బిఆర్ఎస్ కార్యకర్తపై ఈగవాలిన పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో రౌడీ రాజ్యం నడుస్తోందని, గుడిలోకి రానివ్వొద్దు అనే విషపు సంస్కృతి నకిరేకల్ కనిపిస్తుందనీ మండిపడ్డారు, శిలాఫలకాలపై పేర్లను తొలగించి, ధ్వంసం చేసినంత మాత్రానా చేసిన అభివృద్ధినీ తుడపలేరని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టిన కారు.. లాలాపేట లో ట్రాఫిక్ జాం..



**దశ నాచారం:** గత అర్ధరాత్రి వేళ లాలాపేట ప్రధాన రహదారిలో సంతోష్ అలియాస్ గజినీ అనే వ్యక్తి మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ షాన్భాగ్ ఫంక్షన్ హాల్ వద్ద విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టాడు. మితిమీరిన వేగానికి విద్యుత్ స్థంభం విరిగిపోగా కారు రెండు మూడు పల్టీలు కొట్టింది. దీంతో దాదాపు 5 గంటల పాటు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. విరిగిపోయిన కరెంట్ స్థంభం స్థానంలో కొత్తది ఏర్పాటు చేశారు. ఈ ఘటనతో గురువారం దినమంతా లాలాపేట ప్రధాన రహదారిపై తీవ్రమైన ట్రాఫిక్ జాం నెలకొంది. కార్యాలయాలకు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు సకాలంలో వెళ్లలేకపోయారు.

### రోడ్డు విస్తరణ జాప్యంతోనే..

స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి ప్రవీన్కుమార్, బిఎస్పి నాయకులు శ్రీరామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు రాజేష్ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రవీన్కుమార్ మాట్లాడుతూ దాదాపు దశాబ్దకాలంగా లాలాపేట రోడ్డు విస్తరణ పనులు అరకొరగానే ఉన్నాయి. రోడ్డు విస్తరణలో విద్యుత్ స్థంభాలు నడిరోడ్డుపైకి వచ్చాయి. వీటితో తరుచుగా ట్రాఫిక్ జాం ఏర్పాడటంతో పాటు ఈ లాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు మధ్యలోకి వచ్చిన విద్యుత్ స్థంభాలను రోడ్డు ప్రక్కకు మార్చాలనీ కోరారు. లాలాపేట రహదారిలో ప్రమాదాల నివారణకు రోడ్డు డివైడర్ను నిర్మాణం చేయాలన్నారు. వీలైనంత తొందరగా రోడ్డు విస్తరణ పూర్తి చేయాలన్నారు.

## మేడారంలో ఏం జరిగింది?

**మొదటి పేజీ తరువాయి**

జూలై 16 వరకు దేశంలో పలు ప్రాంతాలలో చోటుచేసుకున్న భారీ వర్షాల వల్ల ఏకంగా 1297 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ప్రకృతి విపత్తుల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 258 మంది చనిపోయారు. హిమాచల్ ప్రదేశ్ లో 171 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. మధ్యప్రదేశ్లో 148 మంది, బీహార్ రాష్ట్రంలో 101 మరణాలు చోటుచేసుకున్నాయి.. ఇక పశువులయితే దాదాపు 51 699 చనిపోయాయి.. 92,663 గృహాలు దెబ్బతిన్నాయి. దాదాపు 154, 394 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్న ప్రాంతాలలో అటవీ విధ్వంసం ఇష్టారాజ్యంగా సాగిపోతోంది. రోడ్లు, ప్రాజెక్టులు, ఇలా రకరకాల వాటి పేరుతో ఆ ప్రాంతాలలో ఉన్న అడవులను ధ్వంసం చేస్తున్నారు.. దీంతో జీవవైవిద్యం క్రమంగా అదుపుతప్పుతోంది. దీంతో ఆ ప్రాంతాలలో ప్రకృతి విపత్తులు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాలలో వర్షాలు, భీకరమైన గాలులు మాత్రమే కాదు భూకంపాలు కూడా వచ్చే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.."
గతంలో ఇక్కడ పచ్చటి అడువులు ఉండేవి. ఇప్పుడు అవి మాయమయ్యాయి. దీంతో బయోడైవర్సిటీ మొత్తం సర్వనాశనమైంది. అందువల్లే ఈ ప్రాంతాలు ప్రకృతి నుంచి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి.. ఈ స్థాయిలో నష్టం జరుగుతోంది అంటే.. భవిష్యత్తు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు అని" పర్యావరణాన్ని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆన్లైన్ తరగతులు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఆన్లైన్ తరగతులు వినియోగించుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని దీనిని విద్యార్థులు సద్వినియోగం... స మర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ.నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే.సైదులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

### 26న దిశా సర్వసభ్య సమావేశం

ఐడిఓసి కార్యాలయంలో ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ జడ్పీ చైర్మన్ శాసనమండలి శాసనసభ్యులు దిశా కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

వొడితల రాజేశ్వర్రావుకు ఘనంగా నివాళులు

## తాత ఆశయాలను కొనసాగిస్తా: ప్రణవ్



**దశ, హుజురాబాద్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని గురువారం పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... రాజ్యసభ సభ్యునిగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని,వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య,వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహాలక్ష్మి ద్వారా ఆర్థిక చేయూత

### హుజురాబాద్ బస్ స్టాండ్ లో సౌకర్యాలు కల్పిస్తాం: ప్రణవ్

**దశ, హుజురాబాద్:** ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్ లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని,ఇదొక



చరిత్ర అని అన్నారు. హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821 మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని, విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు. విజయవంతంగా పథకాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

### బిజెపికి టచ్లో కౌశిక్: ప్రణవ్..

దళిత బంధు ఆపి దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు. ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.



## కేంద్ర మంత్రి అమితాషా ను కలిసిన తెలంగాణ బిజేపి చీఫ్ రామచంద్రరావు.

**దశ నాచారం:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎన్. రామచంద్రరావు తెలంగాణ బిజేపి ఛీఫ్ గా మొదటిసారి ఢిల్లీ పర్యటనలో బిజి బిజిగా గడుపుతున్నారు. వరుసగా కేంద్ర మంత్రులను, పార్టీ పెద్దలను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. పార్టీ పెద్దల నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్నారు. తెలంగాణలో పార్టీ పటిష్టతకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తున్నారు. తాజాగా గురువారం కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రామ్మందరావు మాట్లాడుతూ బిజేపి సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ గ్రామ గ్రామాన పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అమిత్ షాకు వివరించారు



## మార్కెట్ అభివృద్ధికి కృషి చేద్దాం

### గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్రెడ్డి

**దశ, అబ్దుల్లాపూర్మెట్ :** గడ్డి అన్నారం మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్రెడ్డి అన్నారం. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమీక్ష సమావేశం గురువారం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో మార్కెట్ అభివృద్ధికి దోహదపడే పలు అంశాలపై చర్చించారు. అనంతరం చైర్మన్ చిలుక మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలంలో మార్కెట్ వచ్చే రైతులకు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే బత్తాయి, డ్రాగన్, ఆపిల్ సీజన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. మామిడి సీజన్ను అధిగమించామని... ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా దాదాపు ఇప్పటికీ 1,51,000 మెట్రిక్ టన్నుల మామిడి మార్కెట్కు వచ్చిందన్నారు. గత ఏడాది కంటే ఈ సారి 40 వేల మెట్రిక్ టన్నులు అధికంగా వచ్చిందన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం రైతుల కోసమే.. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ . భాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ సభ్యులు మచ్చేందర్ రెడ్డి, లక్ష్మి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, ఇబ్రహీం, జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, నవరాజ్, రఘుపతి రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.